మాజీ మంత్రి మాతృమూర్తి వర్ధంతి

నాగారం: నాగారం మండల కేంద్రంలోని తన నివాసం లో మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మాతృమూర్తి గుంట కండ్ల సావిత్రమ్మ 11వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబసభ్యులతో కలిసి ఘన నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కళ్లెట్లపల్లి ఉప్ప లయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుండగాని అంబయ్య బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కళ్లెట్లపల్లి శోభన్ బాబు, మాజీ ఎంపీపీ మణి వెంకన్న, చిప్పలపల్లి సోమయ్య, కోట సోమలింగం, చిరంజీవి, సైదులు, మల్లేష్, యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ భద్రయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

నేరేడుచర్ల, మే 27 : మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ ఆ వార్డుకు చెందిన వారు మంగళవారం మున్సిపల్ కమి షనర్ అశోక్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. హుజూర్ నగర్-కోదాడ ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న పాత రామాలయం వీధిలో గత మూడు నెలలుగా మున్సిపల్ నల్లాలు రాక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే సమ స్య పరిష్కరించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో వెంకన్న, శివమ్మ, నారాయణ మ్మ, లక్ష్మి, రమేశ్, నాజా, వేణు, గోవింద్, ఆనందకుమారి, జ్యోతి, పద్మ, సిమ్రాన్ తదితరులు ఉన్నారు.

భూ భారతి పారదర్శకంగా అమలు చేయాలి

గరిడేపల్లి, మే 27: భూ భారతి పారదర్శకంగా అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. మంగళవారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి డిప్యూటీ తహసీల్దార్ స్రవంతికి వినతిపత్రం అందజేశారు. సీపీఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, యడ్ల అంజిరెడ్డి, సైదు లు, డి.అంజి, ఈదయ్య, కొత్తగూడెం మాజీ సర్పంచ్ హుస్సేన్, గోవిందరెడ్డి, వేణు తదితరులున్నారు.

గరిడేపల్లికి చేరిన పాఠ్యపుస్తకాలు

గరిడేపల్లి, మే 27 : గరిడేపల్లి మండల విద్యావనరుల కేంద్రానికి పాఠ్యపుస్తకాలు చేరినట్లు మండల విద్యాధి కారి పానుగోత్ ఛత్రూనాయక్ తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 2,794 విద్యార్థులకు కోసం 16,959 పుస్తకాలకు గానూ 8,692 పుస్తకాలు మొదట విడతగా వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఎల్‌డీఏ మణి, మెసెంజర్ కోటయ్య, మేస్త్రీ వెంక టేశ్వర్లు, నరసింహ, రాములు తదితరులున్నారు.

ఫ్లెక్సీ బోర్డులను తొలగిస్తున్న పోలీసులు

రోడ్డుపై దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు

మఠంపల్లి, మే 27: మఠంపల్లి మండల కేంద్రం ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు ఇబ్బం దులు కలిగిస్తూ ఇష్టానుసారంగా రోడ్లపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డులు, రోడ్డుపై ఉన్న దుకాణాలను మఠంపల్లి ఎస్సై పి.బాబు సిబ్బంది సహాయంతో తొలగించారు. వాహనదారులకు ఇబ్బందులు కలిగేలా బోర్డులు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ధాన్యం బస్తాలు వేగంగా తరలించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

అర్వపల్లి, మే 27 : ధాన్యం కాంటా వేసిన బస్తాలను వెంటనే మిల్లులకు తర లించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం జాజి రెడ్డిగూడెం మండల కేంద్రంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని, తిమ్మాపురం 1 ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఆయన సంద ర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. లారీ లను సర్దుబాటు చేసి కొనుగోలు కేంద్రా నికి పంపుతామని మంగళవారం సాయం త్రంలోపు కాంటా వేసిన బస్తాలను మిల్లు లకు తరలించాలని సూచించారు. వడ్లు తడువకుండా టార్పాలిన్లు అందుబా టులో ఉంచుకోవాలని సూచించారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రం ఐకేపీ నుంచి 8,000 క్వింటాళ్లు, తిమ్మాపురం 1 నుంచి 16,950 క్వింటాళ్ల ధాన్యం మిల్లులకు తరలించినట్లు తెలిపారు. కార్య క్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ డీఎం ప్రసాద్, తహసీల్దార్ యాదగిరి, ఎంపీ డీవో గోపి, సంఘం సభ్యులు, రైతులు ఉన్నారు.

తిమ్మాపురంలో ఐకేపీ సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

నూతన పరిశ్రమలకు అనుమతులివ్వాలి

జిల్లాలో నూతన పరిశ్రమల కోసం ఎవరు అనుమతి కోరినా వెంటనే మంజూరు చేయాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా పెట్టుబ డుల ప్రోత్సాహక కమిటీ, టీజీ ఐపాస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లా డారు. టీ-ప్రైడ్ పథకంలో భాగంగా 80 వాహనాలకు రాయితీ మంజూరు చేసి నట్లు చెప్పారు. నిరుద్యోగులు డీఈఈటీ మొబైల్ యాప్ ద్వారా రిజిస్టర్ చేసుకోవా లన్నారు. పరిశ్రమల శాఖ జనరల్ మేనే జర్ సీతారాంనాయక్, సీటీవో బి.యాద గిరి, ఎల్‌డీఎం బాపూజీ, డీటీడీవో కే శంకర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అవతరణ వేడుకలు జరపాలి

తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించా లని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధి కారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎస్పీ నరసింహతో కలిసి తెలంగాణ అవతరణ వేడుకలపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. శాఖల వారీగా సంక్షేమ పథకాలు, లబ్ధిదారుల వివరాలు ఈనెల 29 లోపు సీపీవోకు అందజేయా లని చెప్పారు. కలెక్టరేట్, డివిజన్ కార్యా లయాలు ఇతర ప్రభుత్వం కార్యాల యాల్లో అవతరణ దినోత్సవాన్ని నిర్వ హించాలన్నారు. అదనపు కలెక్టర్ రాంబాబు, డీఎఫ్‌వో సతీశ్‌కుమార్, డీఆ ర్‌డీవో అప్పారావు, ఆర్డీవో వేణుమాధవ్ రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సీపీవో కిషన్, డీఈవో అశోక్, జిల్లా అధి కారులు పాల్గొన్నారు.

అటవీ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు

సూర్యాపేట, మే 27: అటవీ భూము లను ఎవరైనా కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వన మహోత్సవం, అటవీ రక్షణ కమిటీ సమావేశంలో ఎస్పీ నర సింహతో కలిసి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. రిజర్వ్ ఫారెస్ట్, ప్రభుత్వ భూములు అన్యా క్రాంతం కాకుండా రెవెన్యూ, పోలీస్, అటవీ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ వాటిని రక్షించాలన్నారు. ప్రతిరోజూ అటవీ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేసి కబ్జా చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాల న్నారు. రెవెన్యూ అధికారులు డీ ఫారెస్ట్ భూముల హద్దులు, అటవీ భూముల హద్దులు పక్కాగా గుర్తించాలని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన స్థలాలు, భూములను జూన్ 3 నుంచి మండలాల్లో జరిగే భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో రికార్డులు అప్డేట్ చేసుకోవాలని అధికారులను ఆదే శించారు. వన మహోత్సవ కార్యక్ర మంలో శాఖల వారీగా కేటాయించిన టార్గెట్‌లను పూర్తి చేయాలని చెప్పారు. జూన్ 10వ తేదీ లోపు మొక్కలు నాటా లని సూచించారు. నియోజకవర్గాలు, మండలాల వారీగా మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవా లని చెప్పారు. ఎస్పీ నరసింహ మాట్లా డుతూ.. రెవెన్యూ అధికారులు, అటవీ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేసేట ప్పుడు, సర్వే చేసే సమయంలో, భూ సేకరణ సమయంలో పంచనామా చేసే టప్పుడు పోలీస్ శాఖకు సమాచారం అందించాలని.. వారికి పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఎఫ్‌వో సతీశ్‌కు మార్, డీఆర్‌డీవో అప్పారావు, ఆర్డీవో వేణుమాధవరావు పాల్గొన్నారు.

అటవీ రక్షణపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఎస్పీ నరసింహ

భూ సమస్యలుంటే పరిష్కరించుకోవాలి

సూర్యాపేటటౌన్, మే 27: వ్యవసాయ భూముల హద్దులు, దారి, విస్తీర్ణం, నీటి పారుదల వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతుంటారని, రైతులు జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కె.నరసింహ మంగళవారం ఒక ప్రకట నలో సూచించారు. రైతులు భౌతిక దాడులకు పూనుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఎటువంటి భూ సమస్యలున్నా పెద్ద మనుషుల సమక్షంలో లేదా చట్ట పరి ధిలో పరిష్కరించుకోవాలని కోరారు. తీవ్ర సమస్యల్లో ఉన్న భూములపైకి కోర్టు ఉత్తర్వులు లేకుండా ఎవరూ వెళ్లొ ద్దన్నారు. పంటలు నష్టం చేయడంతో హద్దు చెరపడం వంటి క్రిమినల్ చర్య లకు పూనుకోవద్దని హెచ్చరించారు. ఎవ రైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలుంటాయని, రైతులు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు.

చెక్ డ్యాంలకు మరమ్మతులు చేపట్టాలి

అనంతగిరి, మే 27: గత సంవత్సరం కురిసిన వర్షాలకు దెబ్బతిన్న చెక్ డ్యాంలకు ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడం శోచనీయమని బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ.. అతి భారీ వర్షాల కారణంగా చనుపల్లిలో చెక్ డ్యాంకు గండ్లు పడి పంటలు కొట్టుకు పోయి భారీ నష్టం జరిగిందన్నారు. ఆ గండ్లకు ఇప్పటి వరకు ఎలాంటి మరమ్మ తులు చేయలేదని విమర్శించారు. పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల, మే 27 : మండలంలోని ముకుందాపురం 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫ రాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ పందిరి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు.

యోగాతో ఆరోగ్యం

పెన్‌పహాడ్, మే 27 : ప్రతి పౌరుడు యోగాభ్యాసం పెంపొందించే లక్ష్యంగా ముందుకెళ్లాలని.. అందులో భాగంగా ఒకే భూమి ఒకే ఆరోగ్య యోగా కార్య క్రమం విజయవంతం చేయాలని ఆయు ర్వేదిక్ డాక్టర్ తన్నీరు రాంప్రసాద్ కోరారు. మంగళవారం మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఆశ వర్కర్లకు ఏర్పాటు చేసిన కామన్ యోగ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లా డారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా ఈ నెల 27 నుంచి జూన్ 21 వరకు ఆయుష్మాన్ ఆరోగ్య కార్యక్రమాలు తలపెట్టినట్లు తెలి పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి నాగరాజు, యోగా బోధకులు సుద ర్శన్‌రెడ్డి, మమత తదితరులు ఉన్నారు.

జెర్రిపోతులగూడెం వాసికి డాక్టరేట్

చిలుకూరు, మే 27 : చిలుకూరు మండల పరిధిలోని జెర్రిపోతులగూడెం గ్రామానికి చెందిన కాంపెలి నరేందర్‌రెడ్డి జేఎన్‌టీయూ విశ్వవిద్యాలయం హైదరా బాద్ నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. ఈ మేరకు ఆయన మంగళవారం స్థానిక విలేకరులకు తెలిపారు. వైర్‌లెస్ కమ్యూ నికేషన్ నెట్‌వర్క్‌లో ఇంటరేఫ్ థిక్స్‌లో ప్రధానంగా మ్యాక్ ప్రొటోకాల్ అంశంపై పరిశోధన చేసినందుకు విశ్వవిద్యా లయం నుంచి డాక్టరేట్ పట్టా పొందిన నట్లు చెప్పారు. తాను డాక్టరేట్ పట్టా సాధించడానికి సహకరించిన ప్రతి ఒక్క రికీ ధన్యవాదాలు తెలిపారు. నరేందర్‌రె డ్డిని తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినం దించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీన పరిచారు

జూలకంటి రంగారెడ్డి

మఠంపల్లి, మే 27 : దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీన పరిచారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. మావో యిస్టుల మృతదేహాలను బంధువు లకు ఇవ్వరా అని ప్రశ్నించారు. పెట్టు బడిదారుల ఆక్రమణదారులతో దేశం నిండిపోయిందని ఆరోపించారు. ఐఏ ఎస్ అధికారులు సైతం కుంభకోణా లు, అక్రమాలకు పాల్పడుతున్నా రని, మీడియా మొత్తం కార్పొరేట్ శక్తుల చేతుల్లో బందీ అయిపోయిం దని విమర్శించారు. ప్రజలే చైతన్య వంతులై రాజ్యాంగాన్ని, అన్ని సంస్థ లను కాపాడుకోవాలన్నారు. దేశంలో మోడీ మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల దృష్టిని పక్కదారి పట్టిస్తున్నార న్నారు. మావోయిస్టులు కాల్పులు విరమించి ప్రభుత్వంతో చర్చలు చేస్తామని చెప్పినా ప్రభుత్వం మాట తప్పిందని దుయ్యబట్టారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో కాల్చి చంపే అధి కారం ఎవరిచ్చారని, మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జు నరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, భూక్యా పాండునాయక్, పల్లె వెంకటరెడ్డి, షేక్ యాకూబ్, సైదులు, బ్రహ్మం, జగన్ నాయక్, బాలునాయక్, హుస్సేన్, జగన్‌మోహన్‌రెడ్డి, శ్రీను తదితరులు న్నారు.

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి

నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

పెన్‌పహాడ్, మే 27 : మండల కేంద్రంలో వన నర్సరీని మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో మొక్కల సంరక్షణ, నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. నర్సరీలో ఉన్న మొక్కలను గ్రామస్తుల అవసరాలకు అనుగుణంగా పెంచాలన్నారు. మొక్కల సంరక్షణ, నిర్వహ ణపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అవెన్యూ ప్లాంటే షన్‌లో భాగంగా నాటిన ప్రతి మొక్కనూ కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంద న్నారు. పల్లెల్లో పచ్చదనం మరింత పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంక టేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులు ఉన్నారు.

వన నర్సరీలను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి ప్రసాద్

తనిఖీలు పక్కాగా నిర్వహించాలి

కోదాడ రూరల్, మే27: సరిహద్దు తనిఖీ కేంద్రం వద్ద విధులు నిర్వ హించే అధికారులు రాష్ట్రంలోకి వచ్చే ప్రతి వాహనాన్నీ తనిఖీ చేయాలని జిల్లా ఎస్పీ నరసింహ అధికారులకు సూచించారు. మం గళవారం సూర్యాపేట జిల్లా నల్ల బండగూడెం శివారు పాలేరు వం తెన సమీపంలో 65వ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన అంత ర్రాష్ట్ర తనిఖీ కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా వచ్చే సన్న వరి ధాన్యం, పశువులు, ఆవులు, ఇసుక వాహనాలను అడ్డుకుని, వారిపై కఠిన చర్య లు తీసుకోవా లన్నారు. వీరి వెంట రూరల్ సీఐ రజితారెడ్డి, ఎస్సై అనిల్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

సరిహద్దు తనిఖీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ నరసింహ

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కోదాడ, మే 27: పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. మంగళవారం పట్ట ణంలో సీఎం సహాయనిధి, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కోదాడ, అనంత గిరి మండలాల్లోని 157 మందికి మంజూ రైన రూ.50.43 లక్షల విలువైన సీఎం సహా యనిధి చెక్కులను బాధితులకు అందజే శారు. ఎర్నేని వెంకటరత్నం బాబు, సామినేని ప్రమీల, వరప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సీతా రాంరెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, బాల్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో పోలీసులు అరెస్టు చేసిన మాజీ సర్పంచ్‌లు

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

ఆత్మకూర్.ఎస్, మే 27: సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల కోసం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో దరఖాస్తు ఇచ్చేందుకు వెళ్తున్న మాజీ సర్పంచ్‌లను ఆత్మకూర్.ఎస్ మండల పోలీసులు మంగళవారం అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర జేఏసీ ఉపాధ్యక్షులు కేశబోయిన మల్లయ్యయాదవ్, రాష్ట్ర కార్యదర్శులు సానబోయిన సుధాకర్, గుగులోత్ శ్రీనునాయక్, కార్యవర్గ సభ్యులు గుగులోత్ లింగానాయక్, గంపల సతీశ్‌ను అక్రమ అరెస్టు చేశారు. పెన్‌పహాడ్, మే 27: పెన్‌పహాడ్ పోలీసులు పలువురు మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా అదుపులోకి తీసు కున్నారు. అరెస్టు అయిన వారిలో బొల్లాక బొబ్బయ్య, మామిడి నాగయ్య, రవీందర్‌లు ఉన్నారు.

తుంగతుర్తి, మే 27 : పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచులు డిమాండ్ చేశారు. తుంగతుర్తి మండల పరిధి లోని మాజీ సర్పంచులను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మాజీ సర్పంచులు యాకు నాయక్, గుగులోత్ వీరో జీలు మాట్లాడుతూ బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

నేరేడుచర్ల మే 27: జిల్లాలోని పెన్‌పహాడ్, తుంగతుర్తి, ఆత్మకూర్.ఎస్‌తో పాటు ఇతర మండలాల్లో కూడా తెల్లవారుజామునే పోలీ సులు సర్పంచ్‌ల ఇంటికి వెళ్లి వారిని పోలీస్ స్టేషన్లకు తరలించారు. అక్రమ అరెస్టులతో ఆందోళన కార్యక్రమాలను ఆపలేరని పలు వురు మాజీ సర్పంచులు అన్నారు. అప్పులు చేసి గ్రామాల అభివృద్ధి కోసం పనులు చేశా మని, బిల్లులు చెల్లించకపోవడం సరికాద న్నారు. రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హితవుపలికారు.

న్యూసెన్స్ కేసులో ఒకరికి రెండు రోజుల జైలు

సూర్యాపేటటౌన్, మే 27: న్యూసెన్స్ చేసిన ఓ వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు సూర్యాపేట టూ టౌన్ ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని హైటెక్ బస్టాండ్‌లో ఈనెల 26న అర్ధరాత్రి రెండున్నర గంటలకు చైను సుభాష్ అనే వ్యక్తి మద్యం తాగి బస్సు డ్రైవ ర్‌తో వాగ్వాదానికి దిగాడు. సుభాష్‌ను అదుపులోకి తీసుకొని మంగళవారం కోర్టులో హాజరు పర్చగా ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బి.వి.రమణ రెండు రోజుల జైలు శిక్ష విధించారని చెప్పారు. సిబ్బంది బావనయ్య, హరీశ్, భూపాల్‌రెడ్డి, పురుషోత్తం, శివరాం, సైదులు తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యుత్ ఉద్యోగికి తీవ్ర గాయాలు

పాలకవీడు, మే27: మండలంలోని బెట్టెగూడెం శివారులో ద్విచక్ర వాహనంపై నుంచి పడి జూనియర్ లైన్‌మెన్‌గా పని చేసే ఎస్‌కే సైదాకు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు విలేకరులకు తెలి పారు. జాన్‌పహాడ్‌కు చెందిన సైదా విద్యుత్ బిల్లులను పాలకవీడు విద్యుత్ కార్యాలయంలో అందజేసి తిరిగి జాన్‌పహాడ్‌కు ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. బెట్టెగూడెం వద్ద గేదె అడ్డురావ డంతో అదుపుతప్పి కింద పడగా తలకు తీవ్ర గాయాలైనట్లు చెప్పారు. మెరుగైన చిక్సిత కోసం హైదరాబాద్‌కు తరలించారని తెలిపారు.

సబ్సిడీపై జిలుగ విత్తనాలు

చిలుకూరు, మే27: చిలుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి శ్రీధర్ మంగళవారం తెలి పారు. 30 కేజీల బ్యాగు 50 శాతం సబ్సిడీపై తీసుకోవచ్చని చెప్పారు. 133 బ్యాగులు అందు బాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జీలుగను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్ రూరల్, మే 27: జీలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో స్వర్ణ సూచించారు. మండలంలోని రైతులు నేడు ఉదయం 11 గంటల నుంచి హుజూర్‌నగర్‌లోని వ్యవసాయ కార్యాలయంలో సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.

ఏఈవోగా బాధ్యతల స్వీకరణ

నేరేడుచర్ల, మే 27: నేరేడుచర్ల మండలం కల్లూరు క్లస్టర్ ఏఈవోగా పి.సంధ్య బాధ్యతలు స్వీకరించినట్లు ఏవో జావిద్ మంగళవారం తెలిపారు. గతంలో ఇక్కడ ఏఈవోగా పని చేసిన త్రివేణి మఠంపల్లి మండలానికి బదిలీ కాగా గరిడేపల్లి మండలం కల్మల్‌చెరువు క్లస్టర్ నుంచి సంధ్య ఇక్కడికి వచ్చినట్లు చెప్పారు.

తహసీల్దార్ ప్రకాశ్‌రావుకు వినతి పత్రం అందజేస్తున్న చందుపట్ల గ్రామస్తులు

చందుపట్ల పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

చివ్వెంల,మే 27: గ్రామస్తులకు సమాచా రం ఇవ్వకుండా, ఎటువంటి వేలం నిర్వహిం చకుండా గ్రామంలోని ఊర చెర్వు తామర పువ్వులను ఓ వ్యక్తికి కట్టబెట్టిన బండమీది చందుపట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్ల య్యపై చర్యలు తీసుకోవాలని మండలంలోని బండమీది చందుపట్ల గ్రామస్తులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీ ల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రకాశ్ రావు, ఏంపీడీవో కార్యాలయంలో ఏంపీడీవో సంతోష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఏటా గ్రామ పంచాయతీ ఆవ రణలో గ్రామస్తుల సమక్షంలో వేలం నిర్వహి స్తారన్నారు. కానీ ఈ ఏడాది కార్యదర్శి మల్లయ్య తన ఇష్టానుసారంగా తీర్మానం చేసి కేవలం రూ. 70 వేలకు రాసి ఇచ్చినట్లు తెలి పారు. గతేడాది రూ.లక్షకు పైగా వేలం వేసి నట్లు వివరించారు. తామర పువ్వుల విష యంలో తన ఇష్టానుసారంగా వ్యవహరించిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలన్నారు. తీర్మానం రద్దు చేసి బహిరంగ వేలం నిర్వహిం చాలని అధికారులను కోరారు. సమగ్ర విచా రణ చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చెరుకు నగేష్, శిగ వీరస్వామి, అంజయ్య, శ్రీను, భిక్షపతి, రవి, వెంకన్న, సతీశ్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల మార్కెట్ యార్డు సందర్శన

నేరేడుచ్ల, మే 27: మంత్రుల ఆదేశాల మేరకు నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో మౌలిక వసతుల కల్పన కోసం మంగళవారం రాష్ట్ర మార్కెట్ డైరెక్టర్ జి.లక్ష్మీబాయి సందర్శించారు. మార్కెట్ యార్డులో మౌలిక వసతుల కల్పన కోసం ఈనెల 25న హైదరాబాదులో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సమక్షంలో మార్కెట్ పాలకవర్గ సభ్యులు కలిసి విన్నవించారు. వారి ఆదేశాల మేరకు నేడు మార్కెట్ యార్డులో బోర్‌వెల్, టవర్ లైట్, విద్యుత్ దీపాలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, సీసీ రోడ్డు, కార్యాలయ భవనంపై ఫర్నిచర్‌తో కూడిన చైర్మన్ చాంబర్ నిర్మాణాల ఏర్పాటు కోసం సందర్శించారు. నివేదికను తయారు చేసి మంత్రులకు అందజేయనున్నట్ల తెలిపారు. కార్యక్రమంలో రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ వి.శ్రీనివాస్, సూపరింటెండెంట్ ఇంజినీర్ ఆర్.లక్ష్మణ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవీందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేంద్ర శర్మ, మార్కెట్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ తాళ్ల సురేశ్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి సన్నీ తదితరులు ఉన్నారు.



నేరేడుచర్ల మార్కెట్ యార్డును పరిశీలించిన మార్కెట్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి

NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE
(C/o. NCL Industries Limited - Nagarjuna Cement)
Simhapuri, Mattampally Mandal, Suryapet District – 508204

WALK-IN INTERVIEW

Teachers for **Physical Science (High School), Mother Teather, Computer Instructor, P.E.T. – B.Ed Graduates** in relevant subjects having a minimum of 2 years' experience in reputed Schools.

Vice-Principal having B.Ed and minimum 3 years experience in similar position of reputed schools.

Candidates meeting the above criteria may **walk-in** for an interview, with their testimonials between **8.30 am and 5.00 pm on 28th, 29th & 30th May 2025** at **NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE** Simhapuri, Mattapalli Village Mattampally Mandal, and